# ఆదిమ చరిత్ర - (పూర్వ చారిత్రక యుగం)

**1. అనాది కాలం నుంచి ప్రజలు సుఖంగా జీవించడానికి చేసిన కృషి వివరణయే?**

జ. చరిత్ర

**2. భూమి ఆవిర్భవించి సుమారు ఎంత కాలమైంది?**

జ. 100 కోట్ల సంవత్సరాలు

**3. మానవుల వంటి జీవులు, వారి పూర్వీకులు నివసించిన కాలం?**

జ. 20 లక్షల సంవత్సర కాలం నుంచి 30 లక్షల సంవత్సరాల మధ్య కాలంలో

**4. ఆదిమ చరిత్ర అని దేన్ని అంటారు?**

జ. సుమారు 5 లక్షల సంవత్సరాల నుంచి మానవుడు సాగించిన జీవన యాత్ర

**5. జీవన పరిణామ క్రమంలో మానవుని సాంస్కృతికాభివృద్ధి చరిత్ర ఎప్పటి నుంచి ఆరంభమైంది?**

జ. సుమారు 10 వేల సంవత్సరం పూర్వం నుంచి

**6. యావత్ ప్రపంచ భౌతికాభివృద్ధిని వర్ణించడానికై 80 కి.మీ. కాగితాన్ని ఉపయోగిస్తే దానిపై మానవ పరిణామ ప్రగతి ఎంత స్థానం ఆక్రమిస్తుంది?**

జ. కేవలం 10 సెం.మీ.

**7. సాధారణంగా ప్రపంచ మానవ చరిత్రను ఎన్ని విభాగాలుగా అధ్యయనం చేయవచ్చు?**

జ. మూడు భాగాలుగా

**8. లిఖిత ఆధారాలు లేని చరిత్ర?**

జ. పూర్వ చారిత్రక యుగం (లేదా) ఆదిమ చరిత్ర

**9. పూర్వ చారిత్రక యుగానికి, చారిత్రక యుగానికి మధ్య కాలాన్ని ఏమంటారు?**

జ. సంధి కాలపు చారిత్రక యుగం

**10. లిఖిత ఆధారాలు లభించే చరిత్ర?**

జ. చారిత్రక యుగం

**11. చారిత్రక యుగాన్ని ఎన్ని భాగాలుగా విభజించారు?**

జ. మూడు భాగాలుగా విభజించారు. 1) ప్రాచీనయుగం 2) మధ్యయుగం 3) ఆధునికయుగం

**12. పూర్వ చారిత్రక యుగాన్ని (ఆదిమ చరిత్ర) తెలుసుకోవడానికి తోడ్పడేవి?**

జ. పురావస్తు శాస్త్రం, మానవ శాస్త్రం

**13. ప్రాచీన కాలంలో మానవులు నివసించిన ప్రాంతాలు, వారు వాడుకున్న పరికరాలు, వస్తువులు, కట్టడాలు మొదలైన వాటి ఆధారంగా ఆనాటి మానవుల జీవిత విశేషాలను తెలుసుకోవడానికి ఉపయోగపడే శాస్త్రం?**

జ. పురావస్తు శాస్త్రం

**14. పురాతత్వ ఆధారాల కోసం జరిపే తవ్వకాలను ఏమంటారు?**

జ. ఉత్ఖా తనములు

**15. 'పిరమిడ్ల' ఉత్ఖాతనల వల్ల ఏ దేశంలోని ప్రాచీన నాగరికత గురించి తెలుసుకున్నారు?**

జ. ఈజిప్టు

**16. భారతదేశంలో ఆర్యుల నాగరికత కంటే ప్రాచీన నాగరికత ఉందని దేనివల్ల తెలుసుకోగలిగారు?**

జ. సింధు నది తీర ప్రాంతాల్లో జరిపిన ఉత్ఖాతనముల వల్ల

**17. సింధులోయ నాగరికత అవశేషాలు ఎక్కడ బయల్పడ్డాయి?**

జ. హరప్పా, మొహంజొదారో

**18. హరప్పా, మొహంజొదారో తవ్వకాలను అధ్యయనం చేసిన పురాతత్వ శాస్త్రవేత్త?**

జ. జాన్ మార్షల్

**19. సింధు నాగరికత ఏ నాగరికతలకు సమకాలీనమైనది?**

జ. ఈజిప్టు, మెసపటోమియా

SAKSHI

**20. మన రాష్ట్రంలో (ఆంధ్రప్రదేశ్) ఏ ప్రాంతంలో లభించిన ఉత్ఖాతనములు క్రీ.శ. 3వ శతాబ్దం నుంచి ఇక్ష్వాకుల కాలం నాటి నాగరికతను తెలుసుకోవడానికి తోడ్పడ్డాయి?**

జ. నాగార్జునకొండ

**21. వేలాది సంవత్సరాల క్రితం జీవించిన మానవుల అస్థిపంజరాలు, పుర్రెలు, ఎముకలు, దంతాలు మొదలైనవాటి ఆధారంగా చరిత్రను తెలుసుకోవడానికి ఉపయోగపడే శాస్త్రం?**

జ. మానవశాస్త్రం (Anthropology)

**22. ప్రాచీన కాలంలో మానవులు ఉపయోగించిన పరికరాలు, పనిముట్లలోని వేటివల్ల కాల నిర్ణయం జరుగుతుంది?**

జ. రేడియో కార్బన్ల నిష్పత్తి

**23. ప్రాచీన కాలపు పనిముట్లు, పరికరాలను వస్తువులుగా గాక 'ప్రాచీనకాలపు మనుష్యులు'గా వర్ణించినది?**

జ. మార్టిమర్ వీలర్

**24. భూమిపైన మొట్టమొదటి సారిగా ఉత్పత్తి చెందిన జీవి?**

జ. లార్వా

**25. లార్వా తర్వాత ఉద్భవించిన జీవి?**

జ. ప్లాజిల్లేట

**26. ఆధునిక మానవునికి సమీప పూర్వీకులు?**

జ. హోమోసెఫియన్స్ (లేదా) క్రోమాగ్నన్‌లు

**27. హోమోసెఫియన్లు తమ అనుభవాలను ఏ విధంగా తెలిపేవారు?**

జ. గుహ చిత్రాల ద్వారా

**28. పాత (ప్రాచీన) రాతియుగం కాలం?**

జ. క్రీ.పూ. 2,50,000–1000 వరకు

SAKSHI

29. పాతరాతి యుగంలో మానవుని ముఖ్య పని?

జ. ఆహార సేకరణ

30. మానవుడు నిప్పును ఉపయోగించడం ఏ యుగంలో నేర్చుకున్నాడు?

జ. మధ్యశిలా యుగం

31. సాంఘీక సంబంధాలు, సాంఘీక నిబంధనలు ఏ యుగంలో ఏర్పడ్డాయి?

జ. మధ్యశిలా యుగం

32. మానవుడు వ్యవసాయం, పశుపోషణ ఏ కాలంలో నేర్చుకున్నాడు?

జ. కొత్తరాతి యుగం

33. మట్టికుండలను కాల్చే పద్ధతి ఏ శాస్త్ర అధ్యయనానికి దారి తీసింది?

జ. రసాయనశాస్త్రం

34. భౌతికశాస్త్ర అభ్యాసానికి పునాది వేసిన కళ?

జ. చేనేత కళ

35. పత్తి పంటను పండించడం దేనికి దారి తీసింది?

జ. వృక్షశాస్త్రాభ్యాసం

36. మానవుడు స్థిర జీవన దశకు ఏ కాలంలో చేరుకున్నాడు?

జ. కొత్తరాతి యుగం

37. దేని ఆవిష్కరణ వల్ల ఉత్పత్తి వాణిజ్య రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి?

జ. చక్రం

38. ఆదిమ మానవులు మరణించిన వారి సమాధుల్లో వారి పనిముట్లు సేవకులను పూడ్చిపెట్టేవారు. ఎందుకంటే వారు దేనిపై విశ్వసించేవారు?

జ. పునర్జన్మ

# కాంస్య యుగపు నాగరికత

**1. సమాజంపై సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధి ప్రభావాన్ని ఏమంటారు?**

జ. నాగరికత

**2. లలిత కళలు, తాత్విక చింతనలు మొదలైనవి ఏ వికాసంలో భాగాలు?**

జ. సాంస్కృతిక

**3. మానవులంతా కలిసి సాధించిన వికాసం?**

జ. సాంస్కృతిక వికాసం

**4. కొన్ని సమాజాలు మాత్రమే సాధించిన వికాసం?**

జ. నాగరికత

**5. క్రీ.పూ. 4000 సంవత్సరాలు దరిదాపున ఉన్న దశను ఏ యుగం అంటారు?**

జ. రాగి తగరపు యుగం

**6. భాష, రాత సాధనాలు ఏ యుగంలో ఆవిర్భవించాయి?**

జ. కాంస్య యుగం

**7. కొత్తగా ఏర్పడిన వృత్తి కళాకారులకు, నిపుణులకు ఏ రంగంలోని మిగులుదల ముఖ్యమైన జీవనాధార మైనది?**

జ. వ్యవసాయరంగం

**8. ప్రాచీన నాగరికతలన్నీ ఎక్కడ అభివృద్ధి చెందాయి?**

జ. నదీ లోయల్లో

**9. ప్రపంచంలో వివిధ సమాజాల మధ్య సంబంధాలు ఏర్పడి, సామాజిక జీవనం వ్యవస్థీకృతం కావడానికి దోహదపడిన అంశం?**

జ. నాగరికత అభివృద్ధి

10. ప్రపంచ వ్యాప్తంగా కాంస్య యుగపు నాగరికత కాలం నాటికి సాంస్కృతికాభివృద్ధి జరగడానికి దోహదపడిన అంశం?

జ. విరామ సమయం

11. 'భిన్నత్వంలో ఏకత్వం' అనే గొప్ప లక్షణాన్ని సంతరించుకున్న నాగరికత?

జ. భారతీయ నాగరికత

12. మానవ నాగరికత వికాసం ఏ నదీ లోయలో ప్రారంభమైంది?

జ. టైగ్రిస్, యూఫ్రెటిస్

13. మానవుల 'వేటగాడి దశ' అంతమై వ్యవస్థీకృత జీవనం మొదలైన యుగం?

జ. కాంస్య యుగం

14. కాంస్య యుగ సమాజంలో ఏది ఆవిష్కరించడం వల్ల మానవుల ఆలోచనలకు ఓ క్రమ రూపం కలిగింది?

జ. భాష, లిపి

15. ఏ యుగం నాటికి గ్రామాల స్వయం సమృద్ధి అంతరించి వారు పట్టణాలపై ఆధారపడటం మొదలైంది?

జ. కాంస్య యుగం

16. వ్యవసాయంలో లోహపు నాగళ్ల వాడకం ఏ యుగంలో మొదలైంది?

జ. కాంస్య యుగం

17. నదీ మైదానాల్లో నివసించే ప్రజలు వరదలను అడ్డుకోవడానికి నదులపై అడ్డుకట్టలను ఏ యుగం నాటికి నిర్మించడం తెలుసుకున్నారు?

జ. కాంస్య యుగం

18. టైగ్రిస్, యూఫ్రెటిస్ నదుల మధ్య వర్ధిల్లిన నాగరికత?

జ. మెసపటోమియా

SAKSHI

19. ఈజిప్టు నాగరికత ఏ నదీ తీరంలో వర్ధిల్లింది?

జ. నైలునది

20. యుద్ధంలో ఓడిపోయినవారు బానిసలుగా, గెలుపొందినవారు పాలకులుగా ఉండే స్థితి ఏ కాలం నుంచి మొదలైంది?

జ. కాంస్య యుగం

21. మెసపటోమియాలోని పట్టణాల్లో పరిపాలనా కేంద్రాలుగా ఏవి వ్యవహరించేవి?

జ. దేవాలయాలు

22. మెసపటోమియాలోని పరిపాలనా కేంద్రాలుగా ఉండే దేవాలయాలను ఎవరు నిర్వహించేవారు?

జ. పటేశి అనే పూజారులు

23. సుమేరియాలోని పట్టణాల్లో ఉన్న పరిపాలన దేవాలయాలను ఏమనేవారు?

జ. జిగ్గురాత్

24. 'పూజారులు' అనే ప్రత్యేక వర్గం ఏర్పడి, వారికి కట్నాలు, కానుకలు చెల్లించే సాంప్రదాయం ఏ కాలంలో అమల్లోకి వచ్చింది?

జ. కాంస్యయుగం

25. మానవుడు దేవునికి ఆహార పానీయాలు సమకూర్చడానికే సృష్టించబడ్డాడని ఎవరు నమ్మేవారు?

జ. సుమేరియన్లు

26. ఈజిప్షియన్ల ముఖ్య ఆరాధ్య దైవం?

జ. సూర్యుడు

27. మానవులకు పునర్జన్మ ఉందని విశ్వసించడానికి కారణం?

జ. సూర్యోదయం, సూర్యాస్తమయం

28. మరణానంతరం జీవితం ఉంటుందనే నమ్మకం ఆనాటి ప్రజలకు ఉండేదని తెలియజేయడానికి ప్రధాన ఆధారం?

జ. సమాధుల ఉత్ఖాతనాల్లో లభించిన వస్తువులు

29. ప్రపంచ వింతల్లో ఒకటిగా పేరుపొందిన 'పిరమిడ్లు' ఏ దేశంలో ఉన్నాయి?

జ. ఈజిప్టు

30. రాజుల సమాధుల్లో స్త్రీలను, ధనధాన్యాలను, విలాస వస్తువులను పూడ్చి పెట్టే సాంప్రదాయం ఎక్కడ కన్పిస్తుంది?

జ. ఈజిప్టులో

31. కాలాన్ని సంవత్సరాలుగా, నెలలుగా, వారాలుగా దినానికి 24 గంటల కాలమానాన్ని నిర్ణయించినవారు?

జ. ఈజిప్షియన్లు

32. మానవులు వాస్తవాలను సేకరించి వాటిని పరిశీలించి తమ నిత్య జీవిత అవసరాలకు వాటిని ఉపయోగించే పద్ధతిని ఏ యుగంలో ఆవిష్కరించారు?

జ. కాంస్యయుగం

33. కాంస్య యుగంలోని మానవుల ఆలోచనలు పరిశోధనల స్థాయికి ఎందుకు చేరుకోలేకపోయాయి?

జ. మూఢ విశ్వాసాలు ఎక్కువగా ఉండటం వల్ల

34. కాంస్య యుగంలోని మానవులు సాధించిన సాంకేతిక పరిజ్ఞానంలో సామ్యమైన లక్షణాలు ఉండటం దేనికి దోహదపడింది?

జ. సమైక్య రాజకీయ వ్యవస్థల ఏర్పాటుకు

35. క్షేత్ర గణిత కొలతలను ఈజిప్షియన్లు వేటి నిర్మాణంలో పాటించారు?

జ. పిరమిడ్లు

36. హరప్పా సంస్కృతి ఏ నదీ లోయలో వర్ధిల్లింది?

జ. సింధునది

37. సింధు నాగరికత కాలం నాటి రేవు పట్టణం?

జ. లోథాల్